క్లుప్తంగా

ఎడమ కాలువ పరిధిలో చెరువులు నింపాలి

నేరేడుచర్ల : నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని చెరువులను నింపాలని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ డ్యాంలో నీరు నిల్వ లేకపోవడంతో ఈ ఖరీఫ్ సిజన్‌కు ఇప్పటి వరకు సాగు నీరు విడుదల చేయలేదని, దీంతో బావులు, బోర్లు, చెరువుల కింద రైతులు సాగు చేశారని అన్నారు. వర్షాలు సరిగా రాక పోవడంతో చెరువులు, బోర్లు, బావులు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సాగర్ నీటి ద్వారా చెరువుల నింపుతే బోర్లు, బావుల్లో భూ గర్భ జలాలు పెరిగి పంటలు పండే అవకాశం ఉందన్నారు. లేకుంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలంలోని రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఆరీఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి కండ్ల కలకలు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట మాధవి, ఫార్మసిస్టు నాగరాజు, ఎఎన్ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, అశోక్‌కుమార్, కోటిరెడ్డి, స్వాతి, శ్రీనివాస్, సఫీయా, వెంకటకృష్ణ, షబినా పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య లభిస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ జె నాగేశ్వరరావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, దీనారాణి, అరుణారాణి, జానీబేగం, మునీన్న బేగం, సీఆర్‌పీ సైదులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలి

హుజూర్‌నగర్ : ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంచార్జి రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ పీఓలు ఎస్ శ్రీనివాసరావు డాక్టర్ నాగేష్, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్లు, సమరయోధులకు సత్కారం

కోదాడఅర్బన్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మేరా మిట్టి, మేరా దేశ్ పేరుతో ఆగస్టు 9 నుంచి 30వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కోదాడలోని పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు, ఆర్మీ జవాన్లను సత్కరించారు. కాగా స్వాతంత్ర సమరయోధులు తమ్మినేని రామనాథం, కమతం నాగేశ్వరరావు, వేనేపల్లి రాఘవరావు, మాజీ ఆర్మీ జవాన్లు బత్తిన కృష్ణ, కీత రామకృష్ణలను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కనగాల నారాయణ, నాయకులు కృష్ణయ్య, సులోచన, వి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

మఠంపల్లి : మండలంలోని అన్నిగ్రామపంచాయతీలు, ఆవాస గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాలకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ జానకిరాములు తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని తుమ్మల తండాలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, అదేవిధంగా తెలంగాణ క్రీడాప్రాంగణాలను ఏర్పాటుచేసేందుకు అనువైన స్థలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఆయన వెంట సర్పంచ్ టీక్యా నాయక్, ఏపీవో ఉమాదేవి, టీఏ నరసింహ్మా ,కార్యదర్శి, వార్డుసభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి తీరని లోటు

హుజూర్‌నగర్ : ప్రజాయుద్ధనౌక గద్దర్ మృతి కళాకారులకు తీరని లోటుఅని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. హుజూర్‌నగర్‌లో బుధవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గద్దర్ మృతిపై సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, ఎస్ కృష్ణ, పి వెంకటరెడ్డి, జి వెంకన్న, జి మంగయ్య, జె రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి.. ఆత్మగౌరవం ప్రభుత్వ నినాదం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



బాలాజీ నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

కోదాడ : అన్ని వర్గాల అభివృద్ధి.. ఆత్మగౌరవమే బీఆర్ఎస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో రూ.32.24కోట్లతో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట 560 ఇళ్లను నిర్మించి అర్హులైన పేదలకు అందించినట్లు తెలిపారు. త్వరలోనే మౌలికవ సతులు కూడా పూర్తిస్థాయిలో కల్పించి లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తనకు, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కట్టకొమ్ముగూడెం రోడ్డులోచెత్త కాగితాలు ఏరుకునే 12మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఆ వార్డుకు చెందిన చలిగంటి ప్రమీల సహాయ సహకారాలు అందించినట్లు వారు తెలిపారు. అలాగే ఆమెను ఆ కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం..

కోదాడ పట్టణ పరిధిలో రామిరెడ్డిపాలెం రోడ్డులో ఉన్న ఇండోర్ సబ్‌స్టేడియంలో నూతనంగా రూ.78 లక్షలతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. అనంతరం రూ.79లక్షలతో ఏర్పాటు చేయనున్న మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. గుడిబండ రోడ్డులో రూ.1.16కోట్లతో నిర్మించిన వరదనీటి కాల్వను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.

హాజరుకాని మంత్రి..

కోదాడలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి అధికారపార్టీ నాయకులు ఏర్పాట్లు చేశారు. దీనికి జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సింది. కాని చివరి నిమిషంలో ఆయన కార్యక్రమానికి హాజరు కాలేదు. కొంత కాలంగా ఎమ్మెల్యేతో దూరంగా ఉంటున్న అధికార పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ కూడ ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జడ్జిలు శ్యాంసుందర్, భవ్యలు

కోదాడఅర్బన్ : న్యాయవాదులు తమ వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదపడుతాయని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎఫ్ శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ జివిల్ జడ్జి కె భవ్యలు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణతో కలిసి బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక వికాసంతో పాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో న్యాయవాదులు పాల్గొని ఆయా క్రీడలలో తమ ప్రతిభను చాటుకుని విజేతలుగా నిలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగార్జునరావు, సాధు శరత్ బాబు, అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీన ప్రక్రియ సంపూర్ణం చేయాలి



మాట్లాడుతున్న రాజారెడ్డి

కోదాడఅర్బన్ : ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం హర్షించదగిన విషయం అయినప్పటికీ ఆ ప్రక్రియ సంపూర్ణం చేయాలని 2017–21 వరకు పీఆర్‌సీ సవరణ చేయాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ డిపోను సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013సంబంధించిన 50శాతం ఉన్న బాండ్ల డబ్బులు వెంటనే చెల్లించాలని ఎస్‌బీటీ కమిటీలు అన్ని కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కోశాధికారి సుందరయ్య, డిపో అధ్యక్షుడు వీరస్వామి, కార్యదర్శి ఎల్ రాజశేఖర్, ఎస్ఎస్‌రావు, కె బాబు, వెంకన్న, విజయ్, సుజాత, రంగమ్మ, జానమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ



నేరేడుచర్ల : దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ సరిత



దరఖాస్తుదారులతో కిక్కిసిన గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయం

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులను ఈనెల 12వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తహసీల్దార్ సరిత తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొదటి రోజు నేరేడుచర్ల మండలంలోని 17గ్రామాల నుంచి 265 దరఖాస్తులు, మున్సిపాలిటీ నుంచి 93 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె పేర్కొన్నారు.

మొదటి రోజు 610 దరఖాస్తులు

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి మొదటి రోజు బుధవారం 610దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జవహర్‌లాల్ తెలిపారు. ఈనెల 12వరకు మొదటి విడతలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకానికి కేవలం మహిళా అభ్యర్థులే అర్హులని, ఈ పథకం పొందాలనుకునే అభ్యర్థులు ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఖాళీ స్థలం లబ్ధిదారులు లేదా కుటుంబ సభ్యులు పేరిట ఉండాలని, కుటుంబ సభ్యుల పేరిట ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, ఓటరు ఐడీ కార్డు, ఇంటి పన్ను రశీదు జీరాక్స్ ప్రతులను తమ దరఖాస్తుతో పాటు జమ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో కిక్కిరిసిన జనం

గరిడేపల్లి : మండలంలో గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తులు చేసుకునేందుకు లబ్ధిదారులు బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం దరఖాస్తుల కోసం కేవలం నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి దరఖాస్తులు చేసుకునేందుకు ఎగబడ్డారు. అధికారులు ఇబ్బందులు లేకుండా కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సమయం తక్కువగా ఉందని సర్టిఫికేట్ల కోసం టెన్షన్ పడ్డ ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రకటనలో కొంచెం ఊరట కలిగింది. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, మధ్యాహ్నం మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రకటన విడదల చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

హుజూర్‌నగర్ : కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్పందన నాట్య కళా మండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ, సప్తస్వర నాట్య కళా మండలి అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ వచ్చిన బలగం సినీ నటుడు గండమళ్ల కర్తనందను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలలో కళాకారులకు తగిన ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకటేశ్వర్లు, వీరయ్య, విజయ్, కష్ణ, సైదులు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

గ్రూపు -2 పరీక్షను వాయిదా వేయాలి

మోతె : గ్రూప్–2 పరీక్షను వాయిదా వేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆగస్టు నెలలోనే 1వ తేదీ నుంచి 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు ఉన్నాయన్నారు. వచ్చే నెలలో టెట్, జూనియర్ లెక్షరర్ పరీక్షలు ఉన్నాయన్నారు. ఇవన్ని నెలన్నర రోజుల్లోనే నిర్వహించడం వల్ల అభ్యర్థులు మానసిక వత్తిడికి లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పరీక్షలకు వివిధ రకాలైన సిలబస్ ఉండడం వలన అభ్యర్థులు అన్ని పరీక్షలకు ఒకేసారి సన్నద్ధం కాలేకపోతారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని లక్షలాది మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు కనీసం 3 నెలల సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

చలించిన హృదయం.. ఫలించిన పోరాటం



ప్రమీలకు స్వీట్లు తినిపిస్తున్న సంచార జాతుల ప్రజలు

కోదాడఅర్బన్ : దశాబ్దాలుగా వారి గోడు పట్టించుకున్న వారు లేరు, పట్టణంలో కట్టకమ్మగూడెం రోడ్డులో సంచార జాతుల కుటుంబాలకు చలించిన ఆమె హృదయం తానున్నానంటూ వారికి అండగా నిలిచి పోరాటం చేసింది కోదాడకు చెందిన ప్రజాసేవకురాలు, ప్రస్తుతం బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల. వారికి ఓటు హక్కు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, జీరో బ్యాలెన్స్ జన్‌ధన్ ఖాతాలను, పింఛన్లు అందించలో ఆమె సఫలీకృతమైంది. అయితే వారికి గూడు అందించాలన్న ఆమె లక్ష్యం మాత్రం వదలలేదు. వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆమె వారి తరపున పోరాటం చేసింది. దీంతో ఆమెకు ఎదురవుతున్న సమస్యలను అధికమించేందుకు సంచార జాతుల వారికి ఇళ్లు మంజూరు చేయించేందుకు లోకాయుక్తను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో అక్కడ సాగిన సుదీర్ఘ ప్రయాణంలో ప్రమీల సంజారజాతుల వారి తరుపున స్వయంగా వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందుకు మంజూరు చేయకూడదని స్వయంగా లోకాయుక్త ఎదుట వాధించి సఫలీకృతమైంది. ఆమె వాదనలు విన్న లోకాయుక్త సంచార జాతుల వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోదాడ పట్టణానికి చెందిన 12 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం వారికి ఇండ్లు మంజూరు చేస్తూ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను సంచార జాతుల వారికి బాలాజీనగర్‌లో వారికి కేటాయించిన డబుల్‌బెడ్ రూమ్‌లను అందజేశారు. దీంతో గుడిసె వాసులు సంతోషం వ్యక్తం చేసి ఆమెకు స్వీట్లు తినిపించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించాలి



మాట్లాడుతున్న పర్యావరణ వేత్త సురేష్ గుప్తా

నేరేడుచర్ల : ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించాలని ఎస్ఆర్ఐ ఆర్గనైజేషన్ నిర్వాహకుడు, పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేశ్‌గుప్తా అన్నారు. బుధవారం ఆయన నేరేడుచర్ల మండలం చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పంటల అధిక దిగుబడి కోసం ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్‌లను అధికంగా వాడటం వలన భూసారం దెబ్బతినడమే కాకుండా పర్యావరణం దెబ్బతిని పకృతిలోని మనుషులు, పక్షులు, జంతువులు విష రోగాల భారీన పడుతున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులైన ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలన్నారు. అనంతరం విద్యార్థులకు చేతి సంచులను అందిచడంతో పాటు పాఠశాలకు టీవీ, ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వై. కృష్ణయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె రఫీ, ఉపాధ్యాయులు కె వీరారెడ్డి, టీఎల్ నర్సింహ్మారావు, కొండయ్య, బాలు తదితరులున్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె విరమణ



మఠంపల్లి : ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మునగాల : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం తాత్కాలికంగా విరమించినట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, మండల నాయకులు మామిడి వెంకన్న, వసరం, బిక్షం, రేణుక, ఎల్లమ్మ, మంగమ్మ, పాల్గొన్నారు.

మునగాల : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 35రోజులుగా రాష్ట వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేసుస్తున్న కార్మికులు బుధవారం తమ సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి తాము విధుల్లో చేరుతున్నట్లు గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, మండల నాయకులు మామిడి వెంకన్న, వసరం, బిక్షం, రేణుక, ఎల్లమ్మ, మంగమ్మ, పరుశరాములు పాల్గొన్నారు.

మోతె : 35 రోజులుగా కొనసాగుతున్న పంచాయతీ కాఇర్మకుల సమ్మె బుధవారం జేఏసీ పిలుపు విరమించినట్లు పారిశుద్ధ్య కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్టాల రవిచంద్ర తెలిపారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించని యడల సమ్మెను పునఃప్రారంభిస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్‌కు తాత్కాలిక సమ్మె విరమణ పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను విరమించారు. బుధవారం తమను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ జానకిరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాలునాయక్, సీఐటీయూ కన్వీనర్ సయ్యద్‌రస్‌మియా, అధ్యక్ష కార్యదర్శులు రవి, మంగళపల్లి మైసయ్య, మోతీలాల్ నాయక్ ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి డీలర్ల పాలాభిషేకం

గరిడేపల్లి : రేషన్ డీలర్లకు చెందిన 13సమస్యలను పరిష్కరించినందుకు గాను గరిడేపల్లి మండల కేంద్రంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ అధ్యక్షులు గుండు గురువయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తాము చేసిన డిమాండ్లలో 13డిమాండ్లు పరిష్కరించడం చాల సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరయ్య , డీలర్ల సంఘం నాయకులు శ్రీనివాస్, తిరపతయ్య, నాగమణి, వెంకటేశ్వర్లు, సైదులు, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, కాటయ్య, అనిల్, నాగయ్య, ఉపేందర్, ఆమెస్, నాగేందర్ తదితరులున్నారు.

నివారణ టీకాలు వేయించాలి

కోదాడరూరల్ : పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బీక్యా తండా, కొమరబండ, నల్లబండగూడెం పశులకు గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, అరుణ, ఖాన్, సాయికృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

ములుగు వరద బాధితులకు చేయూత

నేరేడుచర్ల : ఇటీవల భారీ వర్షాలతో ములుగు నియోజకవర్గంలోని వరద బాధితులకు నేరేడుచర్ల శ్రీసాయి సూపర్ మార్కెట్ అధినేత యారవ సురేశ్ చేయూతనందించారు. దాతల నుంచి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సేకరించిన రూ.70వేలతో బెడ్ షీట్లు, దుస్తులు, నిత్యావసర సరుకుల సహాయ నిధిని వాహనం ద్వారా నేరేడుచర్ల నుంచి ములుగు పంపారు. ఈ సందర్భంగా యారవ సురేష్ మాట్లాడుతూ వరద బాధితులకు సాయం చేయాలనే ఉద్దేశంతో తనమిత్రులు, దాతల ద్వారా సేకరించిన ఆర్థిక సాయంతో బాధితులకు అందించేందుకు వెళ్తున్నామన్నారు. ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ములుగు జిల్లా మోరంచపల్లి గ్రామంలో వరద బాధితులకు అందజేస్తున్న సాయాన్ని ప్రత్యక్షంగా చూసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి అభినందించనట్లు తెలిపారు. ఆయన వెంట రాంరెడ్డి, శంకరాచారి, భాస్కర్, రామకృష్ణ, రాకేష్ ఉన్నారు.

పట్టుదలతో పనిచేస్తేనే గుర్తింపు

గరిడేపల్లి : ఉద్యోగులు పట్టుదలతో పనిచేస్తేనే మంచి గుర్తింపు ఉంటుందని తాళ్లమల్కాపురం సర్పంచ్ కుక్కడపు జ్యోతి గురువయ్య అన్నారు. బుధవారం ఆ గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న కోట రాజయ్యను స్థానిక కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మాట్లాడారు. రాజయ్య పనిపై క్రమశిక్షణతో మెలిగారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సరాజు, ఉప సర్పంచ్ కోట మట్టపల్లి, వార్డు సభ్యులు శైలజసైదులు, రాములమ్మ లక్ష్మయ్య, శేషయ్య, వెంకటేశ్వర్లుచ గురువయ్య, మహేష్‌లతో తదితరులున్నారు.

రెయిన్ సిమెంట్ పరిశ్రమ ఎదుట సర్పంచ్‌ల నిరసన

మేళ్లచెరువు : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల పరిధిలోని రెయిన్ సిమెంట్ పరిశ్రమ ఎదుట కప్పలకుంటతండా, రేవూరు గ్రామాల సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పరిశ్రమ ఎదుట గ్రామపంచాయతీ ట్రాక్టర్లను నిలిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పరిశ్రమ పరిధి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందరన్నారు. మూడేళ్లుగా పరిశ్రమ వారు తమ గ్రామాల్లో ఎలాంటి పనులు చేపట్టలేదని వాపోయారు. సీఎస్ఆర్ ఫండ్స్ రిలీజ్ చేసే వరకు పరిశ్రమ వద్ద నుంచి కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.

ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి



మునగాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న జగదీశ్

మునగాల(కోదాడ) : ప్రభుత్వం ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆ స్కూల్స్ కోఆర్డినేటర్ జే జగదీశ్ కోరారు. మునగాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్‌లో వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ డి.సీతారామారాజు, ఇన్‌చార్జ్ షేక్ ఫాతిమా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

కోదాడఅర్బన్ : చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరం లాంటిదని ఉమ్మడి నల్గొండ జిల్లా ఓపెన్ స్కూల్ కన్వీనర్ జగదీష్ అన్నారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న బాయ్స్ హైస్కూల్ ఓపెన్ స్కూల్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాజారావు, రామకృష్ణ, సరిత, పద్మావతి, పాండురంగచారి, పూర్ణచందర్‌రావు, శ్రీనివాస్, బిక్షం, భవాని తదతరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెం : తెలంగాణ ఓపెన్ స్కూళ్లలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆ స్కూల్స్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ జె.జగదీష్ ఆవిష్కరించారు. గ్రామీణ నిరుద్యోగులు ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ ఎం.శోభన్‌బాబు, సహాయ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, సుబ్రహ్మణ్యం, మౌలానా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పర్వతాలు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

మునగాల : మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన దొంగరి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యం భారిన పడి ఇంటివద్దే మంచానికే పరిమితమై ఉన్న విషయాన్ని తోటి మిత్రులు గుర్తించారు. 1987–91 బ్యాచ్‌కు చెందిన పలువురు మిత్రులు బుధవారం సత్యనారాయణ నివాసానికి వెళ్లి వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మిత్రుడు తంగెళ్ల లోకేష్ మాట్లాడుతూ తాము 32సంవత్సరాల క్రితం స్థానిక హైస్కూల్‌లో కలసి విద్యనభ్యసించిన ప్పటికీ నేటి వరకు ఆనాటి మిత్రులను మర్చిపోకుండా ఎవరికి ఏ ఆపద వచ్చిన తామున్నామంటూ స్పందిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో మరో మిత్రుడు కొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ దరఖాస్తు గడువు పెంచాలి



హుజూర్‌నగర్‌రూరల్ : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : గృహలక్ష్మీ ధరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ నాగార్జురెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గతంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని సీపీఎం చేసిన పోరాటాల ఫలితంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ కమిటీ సభ్యురాలు వెంకటచంద్ర, భిక్షం, వెంకటరెడ్డి, వెకటయ్య, వీరయ్య, ఉన్నారు.

నడిగూడెం : గృహలక్ష్మి పథకం కోసం లబ్ధిదారుల దరఖాస్తుల గడువు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల పరిదిలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30 వరకు దరఖాస్తులు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి గడువు తేదీని పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు రేఖ తిరపయ్య, కిన్నెర వెంకన్న, పిచ్చయ్య, కందుల సంజీవరావు, శ్రీకాంత్, వెంకన్న, పాల్గొన్నారు.

మునగాల : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు తేదీని నెలరోజుల వరకు పొడిగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ(కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ జవహర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేవీపీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : గృహలక్ష్మి పథకం దరఖాస్తులకు గడువు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హడావుడిగా గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోమని మూడు రోజులు గడువు ఇవ్వడం సరైందికాదన్నారు.దరఖాస్తుల గడువు ఈ నెల చివరి వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆధార్, రేషన్‌కార్డుల ఆదారంగానే దరఖాస్తులు స్వీకరించాలని కోరారు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తొలిరోజు 98దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.